# బావ డ్రయివరు

శ్రీమతి పాకల రత్నమాలగారు

"విమలా! కదలకే. కదుల్తే జడవంకరవస్తుందమ్మా!" అన్నది రాధ.

"కదలనులేవే, అక్కయ్యా! ఇవ్వాళ మనింట్లో ఏమిటే?"

"ఇంకా తెలియదు టేనీకు. దేవీనవరాత్రులుకదూ, బొమ్మలు పెడతాము."

"ఎన్నిరోజ్లులుంచుతారే?"

"తొమ్మిదిరోజులు."

"మనం బొమ్మలుపెట్టుకుంటాముకదా, బావరాలేదేమి మరి?"

"పోనీ! అమ్మో! అలాంటి మాటలంటే నీకుతలదువ్వను."

"అననులేవే, అక్కయ్యా! జడపొడుగుగావేసి ఎఱ్ఱరిబ్బన్ పెట్టవుటే!"

"పెడతానులే"

"విమలా! విమలా! ఎక్కడికివెళ్లేరమ్మా!"

"ఎందుకే? అమ్మా!"

"అక్కయ్యఏదీ? పిలు రాధనికూడా. పట్టుబట్టలు కట్టుకుందురుగాని మళ్లీ మీబావ వచ్చేవేళవుతోంది. త్వరగారాండి."

"అమ్మా! బావఎప్పుడొస్తాడే?"

"ఇప్పుడే."

"ఏమేనా తెస్తాడా?"

"ఆ. నీకు కాసులుపేరు తెస్తాట్ట."

"ఛీ. నాకెందుకు? అక్కయ్యకి."

"అక్కయ్యకు తెస్తే నువ్వుఏడుస్తావుకదూ?"

"నాన్న తెస్తే వేసుస్తా. బావతెస్తే నాకెందుకూ?"

"సరే. రాండి త్వరగా. నాకుపనుంది."

"రాధా! నువ్వూ, విమలా వెళ్లి పేరంటానికి పిల్చిరాండమ్మా! నేనంతాసిద్ధంగా వుంచుతాను. అయిదుగంటలకి వచ్చేయండి."

"అల్లాగే వస్తాము."

"అమ్మా! కారుడ్రయివరింకారాలేదు. వెళ్లటంయెలాగ?"

"అయ్యో! ఇంకారాలేదే. త్వరగారమ్మని చెప్పేనుకూడా. ఎందుకురాలేదో?"

"అమ్మా! బావ కారునడుపుతానంటున్నాడే. వెళ్లమా?"

"సరే వెళ్లండి."

"అక్కయ్యరానంటోంది."



854

"వెళ్లమ్మా రాధా! వెళ్లు. నీకేమిటిసిగ్గు చిన్నపిల్లవి? వెళ్లి పిల్చిరాండి. మళ్లా చీకటిపడుతుంది ఆలశ్యంచేస్తే."

"అయిల్లెవరిదే? అక్కయ్యా!"

"కమలంవొదినదే. దిగు వెళ్లి పిల్చివద్దాం."

"ఏమేవ్, రాధా! బొమ్మలుపెట్టేవా?"

"అవును, వదినా! నువ్వు తప్పకుండా రావాలిసుమా."

"మీఆయన వచ్చేరా?"

"......"

"అబ్బ! ఎంతసిగ్గే? నాతల్లీ! ఏమేవిమలా! మీబావరాలే?"

"వచ్చేరు? ఇక వెడతామమ్మా! డ్రయివరు తొందరచేస్తున్నాడు."

"అప్పుడేనటే వెళ్లటం? కాస్సేపుకూర్చోండి. డ్రయివరుతో నేచెపుతానులే. మధ్య వాడికెందుకుతొందర?" అంటూ కమలం వీధిలోనికి వెళ్లి "కాస్సేపుకూచుని వస్తారులే. ఏమిటలా తొందరపెడతావు?" అంటూ అతనిమొహంచూచి గబగబా ఇంట్లోకివచ్చింది. "ఏమేవిమలా! ఎంతపనిచేసావు? మీబావే కారునడుపుతున్నాడని చెప్పేవుకావు. ఎంతపని జరిగింది?"

"ఏంవదినా! ఏంజేసావు?" అంది విమలనవ్వుతూ.

"బలేదానివిలే నువ్వు."

"సరే మేము వెళ్లివస్తాము."

"ఎన్నిగంటలకిరమ్మంటారు?"

"సాయింత్రం 6 గంటలకిరా."

## కోండవీడు

శ్రీమతి జి. యస్. కమలాకన్యగారు (సాహిత్యమండలి)

సమరరంగాన నీవైరిసంఘములను
చెండివైచినశౌర్య మఖండగతిని
బ్రజ్వలింపదె ఆంధ్రభూభాగమందు—
కాని-అరివర్గము జయింపగా నసాధ్య
మగుట దుష్టవిరోధి మాయలకుఁజిక్కి—
మడసిపోయెను పూజ్యసామ్రాజ్యపదవి—
పోయెగా నొక్కత్రుటిలోన భోగములును.
శత్రురాజభుజాశ్లేషజనితసౌఖ్య
లోలవైపోయె విజయలక్ష్మిలలామ!
పుష్పఫలశోభితంబగు భూరుహంబు
ధారుణికిఁగూలుగతి విధిప్రేరణమున
తావకసమాశ్రితో త్తమతనయులెల్ల
సమసిపోయిరి సంగరత్మాతలమున—
ఏలశోకించెదవునీవు? మృతినిగన్న
మనుజులెవరేని విలపింపమరలిరాగ
లారలె? త్వదీయపుత్రులు పీరులగుట
జేసి గతజీవులయ్యు నీచింతగాంచి
చటులరఘుంఝూప్రభంజనస్వనములందు
ననునయించుచునున్నా రహరహంబు—
ఇట్టియెడ నేలకన్నీరు నీకింతవగపు?

855